



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 294 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 4-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


# ప్రజల మధ్యకు పోలీసు బాసులు

**- రాష్ట్ర పోలీసింగ్‌లో కొత్త ఒరవడి.. - రాష్ట్రంలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ - డ్రగ్స్, సంఘటిత నేరాలపై ఉక్కుపాదం - విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత - డీజీపీ సీవీ ఆనంద్**



**హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్):** రాష్ట్ర పోలీసింగ్ కొత్త ఒరవడి దిశగా దూసుకెళుతోంది. పోలీసు ఉన్నతాధికారులు కేవలం సమావేశాల్లోనే కాకుండా క్షేత్రస్థాయిలో.. ఆదేశాలతో మాత్రమే కాకుండా ప్రత్యక్ష పర్యవేక్షణతో 'ప్రజల మధ్య పోలీసింగ్'కు కొత్త నిర్వచనం ఇస్తున్నారు. ఫ్రెండ్లీ పోలీసు మాత్రమే కాదు ఫర్మ్ పోలీసింగ్ ఉండాలన్న సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యాన్ని అమలు చేస్తున్నారు. ఇటీవల పోలీసు అధికారుల సమీక్షలో పోలీసుశాఖకు సంబంధించి స్పష్టమైన విజన్‌ను సీఎం ఆవిష్కరించారు. ఉన్నతాధికారులు ఆ విజన్‌ను ఆచరణలో పెడుతున్నారు.

సీఎం ఆకాంక్షించిన పోలీసింగ్ క్షేత్రస్థాయిలో కనిపించేలా డీజీపీ సీవీ ఆనంద్ చర్యలు చేపట్టారు. వివిధ అంశాలపై వరుస సమీక్షలు నిర్వహిస్తూ, జిల్లా పర్యటనల ద్వారా క్షేత్రస్థాయి పోలీసింగ్‌పై దృష్టిపెట్టారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత ప్రాధాన్యంగా ప్రతి జిల్లా ఎస్పీ, కమిషనర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల మధ్యకు వెళ్లాలన్న సందేశాన్ని ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, డీసీపీలు వివిధ అంశాలపై క్షేత్ర స్థాయికి వెళుతున్నారు. నాకాబందీ, డ్రగ్స్ తనిఖీలు, ట్రాఫిక్ నియంత్రణ, ఈవ్ టీజింగ్ సమస్య ఇలా ఏ అంశమైనా సరే సీనియర్ అధికారి ఫీల్డ్‌లో కనిపిస్తే ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న సీఎం ఆలోచనను అమలు చేస్తున్నారు. పోలీసు అధికారులు ఇటీవలికాలంలో కృత్రిమ

5లో




**- ఆకట్టుకున్న చారిత్రక, సాంస్కృతిక ప్రదర్శనలు - '2030' బ్యాటన్ అందుకున్న నీరజ్, ఉష**

**గ్లాస్గో ఆగస్టు 3:** పదకొండు రోజులపాటు క్రీడాభిమానులను అలరించిన గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ అట్టహాసంగా ముగిశాయి. ఆదివారం అర్ధరాత్రి ఓవో హైడ్రో స్టేడియంలో ది వరల్డ్ వన్ ఫ్యామిలీ (వసుధైక కుటుంబం) పేరిట వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో భారతీయ సాంస్కృతిక నృత్య రూపకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 2030 కామన్వెల్త్ శతాబ్ది ఉత్సవాలకు ఆతిథ్యమివ్వనున్న భారత్‌కు లాంఛనంగా గేమ్స్ పతాకాన్ని అందించారు. కింగ్ చార్లెస్ 3 తరపున హాజరైన ప్రిన్స్ ఎడ్వర్డ్ ఈ క్రీడలు ముగిసినట్టు ప్రకటించి, నాలుగేళ్ల తర్వాత అథ్లెట్లను అహ్మదాబాద్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అంతకుముందు సంగీతం, నృత్యం, పురాతన కథలు, సంప్రదాయాలతో భారత దేశ ఉజ్వల సంస్కృతిని చాటేలా ప్రదర్శనలు జరిగాయి. అలాగే ఇండో–స్కాటి?ష కు చెందిన సంగీతకారులు, నృత్యకారులు కలిసి చేసిన జుగల్‌బందీ ఆకర్షణగా నిలిచింది.

పాటల జోరు.. నృత్యాల హోరు: ముగింపు వేడుకల్లో మొదట స్కాట్లాండ్, ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత గాయకులు క్యామీ బార్నెస్, డెల్టా గుడ్రెమ్ తమ పాటలతో హుషారెత్తించారు. అనంతరం ఆయా దేశాల నుంచి ఫ్లాగ్ బేరర్స్ తమ జాతీయ పతాకాలతో స్టేడియంలోకి వచ్చారు. భారత్ తరఫున బాక్సర్ జాస్మిన్ లంబోరియా త్రివర్ణ పతాకధారిగా వ్యవహరించింది. ఆఖర్లో 2030 ఆతిథ్య

6లో

# ఇతర పార్టీలపై వ్యతిరేకత.. బీఆర్ఎస్‌లోకి వలసలు

**కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి - మాధవరం కృష్ణారావు ప్రోద్బలంతో బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్,రాయల కార్తిక్ సమక్షంలో మాదాపూర్ డివిజన్ లో చేరికలు**




**శేరిలింగంపల్లి ప్రతినిధి , ఆగస్టు 3 (వన్ నేషన్):** నియోజకవర్గంలో ఇతర పార్టీలపై వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా బలం పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా గులాబీ గూటికి క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. తాజాగా మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అండదండలతో,బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్, కార్తిక్ ఆధ్వర్యంలో మాదాపూర్ బీ. జే. పి మాజీ అధ్యక్షుడు మదనాచారి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు స్వయంగా ఆయనకు బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా కే. టీ. ఆర్ సూసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నాయకులు లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, అభినంద్,తదితరులు పాల్గొన్నారు.

# 26న ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు




**హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి 92వ జయంతివేడుకలను మన ఆలోచన సాధన సమితి మాస్ ఆధ్వర్యంలో 26వ తారీకు గురువారం ఉదయం 10 గంటలకు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ ఇంటర్మీడియట్ కళాశాల ప్రాంగణంలో ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్లు విద్యావంతులు ఉద్యమకారులు ప్రజాసంఘ నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చియొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే తరాలకు ప్రొఫెసర్ సారుగారు ఆదర్శప్రాయ వ్యక్తిగా నిలిచేలా ఆయన ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మంగిలిపెల్లి శంకర్ గంగపుత్ర ., మాస్ రాష్ట్రప్రచార కార్యదర్శులు పెదవుర బ్రహ్మయ్య, కొంపోస్ నరహరి చారి, దువ్వాల శ్రీకాంత్ గంగపుత్ర, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పూస రవి గంగపుత్ర, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మారోజు రాజు చారి, MP Arun, Sandeep, రాజేష్ రాకేష్ నవీన్ అనిల్ రాజు కొండల్ రవి తదితరులు పాల్గొన్నారు

# త్రి మీట్ & రెడ్డి గారి బిర్యానీ గ్రాండ్ ప్రారంభోత్సవం




**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 3 (వన్‌నేషన్):** ఎఫ్సీఐ కాలనీ వనస్థలిపురంలో నాణ్యమైన మాంసం మరియు రుచికరమైన బిర్యానీని ప్రజలకు అందించేందుకు మాంసాహార దుకాణంలి మరియు రెడ్డి గారి బిర్యానీ దుకాణాలు శనివారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుకాణం వద్ద ప్రారంభోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. యజమాని అల్లా నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నడిచే ఈ దుకాణంలో చేపలు, రొయ్యలు, మేక మాంసం, నాటు కోడి, బాయిలర్ కోడి తదితర మాంసాహార ఉత్పత్తులు లభిస్తాయి. టోకు మరియు చిల్లర రెండు రకాల అమ్మకాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు తాజా సరుకు, శుభ్రంగా ప్రాసెస్ చేయబడిన, నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే తమ లక్ష్యమని నరేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వినియోగదారులకు ఇంటి వద్దకే ఉచిత సరఫరా సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని చెప్పారు.

# బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ అన్నదానం



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 3 (వన్‌నేషన్):** బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. డాక్టర్ మధు విజయ్ తనయుడు చిన్నారి వసుమనాస్ కార్తికేయ జన్మదిన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# కరాటే పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్




**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 3 (వన్‌నేషన్):** మద్ది కన్నన్ గౌడ్ ఆధ్వర్యంలో చంపాపేట లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ -2026 పోటీలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజులపాటు నిర్వహించిన పోటీలలో భాగంగా విజేతలకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు , సీనియర్ నాయకులు మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్ , నాయకులు నరేష్ గుప్తా, జహంగీర్ బాబా గౌడ్, విజయ్ కుమార్ గౌడ్ , వేణు గౌడ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'నేను సైతం 2.0'లో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 78 సీసీటీవీల ప్రారంభం



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 3 (వన్‌నేషన్):** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నిర్వహిస్తున్న 'నేను సైతం 2.0' కార్యక్రమంలో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సహభావన అపార్ట్‌మెంట్స్, సి బ్లాక్‌లో ఏర్పాటు చేసిన 78 సీసీటీవీ కెమెరాలను నాగోల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ, ఎస్ఐ సూర్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ నివాసితులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించడం, సీసీటీవీ కెమెరాలు నేరాల నియంత్రణలో పోషిస్తున్న కీలక పాత్రపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహభావన అపార్ట్‌మెంట్స్ అధ్యక్షుడు చి. శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షురాలు బి. సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి అబిద్ హుస్సేన్, సలహాదారు జి. అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో 100వ శాఖను ప్రారంభించిన సారథి ఫైనాన్స్

**ముంబై, ఆగస్టు 3:** ఎంఎస్ఎంఈ రంగంపై దృష్టి సారించిన ఎన్‌బీఎఫ్‌సీ సారథి ఫైనాన్స్ నేడు తెలంగాణలోని జగిత్యాలలో తన 100వ శాఖను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కొత్త శాఖతో ఉత్తర తెలంగాణలో సంస్థ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఆ ప్రాంతంలోని ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపార యజమానులకు సకాలంలో, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన ఆర్థిక పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అందించనుంది.

2025 ఏప్రిల్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన సారథి ఫైనాన్స్, కేవలం 2026 ఆగస్టు 3 నాటికే 100 శాఖల మైలురాయిని చేరుకోవడం ద్వారా తన వేగవంతమైన వృద్ధిని, అలాగే ఆర్థిక సమ్మిళిత విస్తరణకు ఉన్న నిబద్ధతను చాటుకుంది. ఎంఎస్ఎంఈలపై దృష్టి సారించిన ఈ ఎన్‌బీఎఫ్‌సీ, రూ.5 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు లోన్ అగెనెస్ట్ ప్రాపర్టీ (ఎల్.ఎ.పి.) రుణాలను అందిస్తోంది. దీని ద్వారా చిన్న వ్యాపారాలు, పారిశ్రామికవేత్తలు తమ ఆస్తుల విలువను సమర్థంగా వినియోగించుకొని వ్యాపార విస్తరణకు, వర్కింగ్ క్యాపిటల్‌ను పెంపొందించుకోవడానికి, అలాగే తమ వ్యాపార లక్ష్యాలను సాకారం చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని పొందగలుగుతున్నారు.

హైదరాబాద్‌కు ఉత్తర దిశలో సుమారు 190 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల, వ్యవసాయంతో పాటు వాణిజ్యపరంగానూ కీలక కేంద్రంగా ఉంది. ఈ ప్రాంతంలో ఎంఎస్ఎంఈల ఉనికి కూడా గణనీయంగా ఉంది. గత ఏడాది కాలంలో సారథి ఫైనాన్స్ తెలంగాణవ్యాప్తంగా 20 శాఖలను ప్రారంభించింది. సారథి ఫైనాన్స్ ఇప్పటికే రూ.650 కోట్లకు పైగా నిర్వహణలోని ఆస్తులు (ఎ.యు.ఎం.) సాధించింది. ఇది సంస్థపై వినియోగదారులు ఉంచిన విశ్వాసాన్ని, అలాగే సంస్థ బలమైన వృద్ధి ప్రస్థానాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో తన కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. అలాగే, దేశవ్యాప్తంగా అధిక అవకాశాలు ఉన్న ఎంఎస్ఎంఈ మార్కెట్లలో తన ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. సంస్థ 100వ శాఖ



ప్రారంభం సందర్భంగా సారథి ఫైనాన్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ వివేక్ బన్సల్ మాట్లాడుతూ, "100 శాఖల మైలురాయిని చేరుకోవడం, రూ.650 కోట్లకు పైగా నిర్వహణలోని ఆస్తులు (ఎ.యు.ఎం.) సాధించడం మా వ్యాపార నమూనా బలాన్ని, అలాగే దానిని సమర్థవంతంగా అమలు చేసిన మా సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. సారథి ఫైనాన్స్ స్వతంత్ర డైరెక్టర్ శశి శేఖర్ వెంపటి మాట్లాడుతూ, "కేవలం ఏడాదికి కొద్దిగా మించిన వ్యవధిలోనే సారథి ఫైనాన్స్ 100వ శాఖను ప్రారంభించడం, ఆర్థిక సమ్మిళిత ముందుకు తీసుకెళ్లేందుకు సాంకేతికత, పటిష్ఠమైన కార్పొరేట్ పాలన, వినియోగదారుల అవసరాలకు ప్రాధాన్యమిచ్చే విధానాన్ని సమన్వయం చేయాలన్న సంస్థ దూరదృష్టికి నిదర్శనం. ఈ సందర్భంగా టీవీఎస్ క్యాపిటల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ శ్రీనివాసన్ మాట్లాడుతూ, "కేవలం ఏడాదికి కొద్దిగా మించిన కాలంలోనే 100 శాఖలను ప్రారంభించడం సారథి ఫైనాన్స్ నాయకత్వం, బృందం సామర్థ్యానికి నిదర్శనం. ఏడాదికి కొద్దిగా మించిన చరిత్ర కలిగిన సంస్థకు ఇది ఎంతో విశేషమైన ఘనత. సంస్థను ముందుకు నడిపిస్తున్న బృందం ప్రతిభ, సామర్థ్యాన్ని ఇది స్పష్టంగా తెలియజేస్తోంది. సారథి ఫైనాన్స్ తన ఆవిర్భావం నుంచే ఈ రెండు లక్షణాలను చక్కగా ప్రదర్శించింది. ఈ విజయయాత్రలో భాగస్వాములుగా ఉండటం మాకు గర్వకారణం. సంస్థ మొత్తం బృందం ఇలాగే మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము" అని అన్నారు.

# చట్టమే సర్వోన్నతం.. అదే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు



**హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్):** ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారం ప్రజల నుంచి వస్తుంది. ఆ అధికారాన్ని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు, అధికారులు రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలో వినియోగించాల్సి ఉంటుంది. ఈ సూత్రాన్నే "రూల్ ఆఫ్ లా" అంటారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. అధికారం ఎంత ఉన్నతమైనదైనా, పదవి ఎంత గొప్పదైనా, చట్టం ముందు అందరూ సమానమే. ఇదే భారత రాజ్యాంగం చెప్పే ప్రధాన సందేశం. ఇటీవలి పరిణామాలు మరోసారి ఒక కీలక ప్రశ్నను మన ముందుంచాయి. ప్రభుత్వ యంత్రాంగం కోర్టు ఆదేశాలను ఎంతవరకు గౌరవిస్తోంది? న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు అమలు కాకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానం వెతికే అవసరం గతంలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు కనిపిస్తోంది.

చట్టం స్థానంలో వ్యక్తుల అభిప్రాయాలు, అధికార దర్పం, ఇష్టానుసార నిర్ణయాలు ఆధిపత్యం చెలాయిస్తే సంస్థలపై ప్రజల విశ్వాసం క్రమంగా దెబ్బతింటుంది. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం. రాజ్యాంగం వ్యక్తులను కాదు, వ్యవస్థలను బలపరుస్తుంది. వ్యక్తులు వస్తారు, వెళ్తారు; కానీ సంస్థలు శాశ్వతం.

క్షమాపణ అనే పదానికి కూడా ఒక నైతిక విలువ ఉంది. నిజమైన పశ్చాత్తాపంతో చేసిన క్షమాపణకు సమాజం ఎప్పుడూ విలువ ఇస్తుంది. కానీ బాధ్యత నుంచి తప్పించుకోవడానికి, శిక్ష నుంచి బయటపడటానికి చివరి క్షణంలో చెప్పే క్షమాపణ న్యాయసూత్రాలకు అనుగుణంగా ఉండదు. ప్రజాస్వామ్యంలో బాధ్యత అనేది మాటల్లో కాదు, చేతల్లో కనిపించాలి. ఈ సందర్భంలో మరో అంశం కూడా గుర్తుంచుకోవాలి. ప్రభుత్వాధికారులు ప్రజల సేవకులు. వారు ప్రజలపై పాలకులు కాదు. వారి ప్రతి నిర్ణయం ప్రజా ప్రయోజనం, చట్టబద్ధత, పారదర్శకత అనే మూడు సూత్రాలపై ఆధారపడాలి. అధికారాన్ని వినయంతో వినియోగించినప్పుడే పరిపాలనకు గౌరవం పెరుగుతుంది. అధికార దర్పం చివరికి సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. చరిత్ర చెబుతున్న గొప్ప పాఠం ఒక్కటే--- అధికారం శాశ్వతం కాదు, పదవులు శాశ్వతం కాదు, వ్యక్తులు కూడా శాశ్వతం కాదు. కానీ రాజ్యాంగం, చట్టం, న్యాయవ్యవస్థలు శాశ్వత విలువలు. వాటి గౌరవాన్ని కాపాడిన దేశాలే అభివృద్ధి చెందాయి. వాటిని నిర్లక్ష్యం చేసిన వ్యవస్థలు కాలగర్భంలో కలిసిపోయాయి.

అందుకే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ప్రతి అధికారి, ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి పౌరుడు ఒక విషయాన్ని ఎప్పటికీ మరవకూడదు---చట్టం కంటే ఎవరూ గొప్పవారు కాదు. "రూల్ ఆఫ్ లా" బలపడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. చట్టం గెలిస్తేనే ప్రజల విశ్వాసం గెలుస్తుంది; ప్రజల విశ్వాసం గెలిస్తేనే దేశం నిజమైన అర్థంలో ప్రజాస్వామ్యంగా నిలుస్తుంది.

-డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా హుసైనీ
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
సెల్: 9849073143

# నేటి...సమాజంలో జర్నలిస్టు...పాత్ర

**- ప్రజలకు నిజాలను తెలియజేయా - సమస్యలను వెలికి తీయాలి - ఎలాంటి వారినైనా ప్రశ్నించగలగాలి - ఒత్తిళ్లకు లొంగక...బెదిరింపులకు భయపడక... వృత్తి నిబద్ధత కలిగి ఉండాలి - ప్రత్యేక కథనం**



**సూర్యాపేట, ఆగస్టు 3 (వన్‌నేషన్):** ఒక వార్త ప్రభుత్వాన్ని కదిలించగలదు.ఒక కథనం సమాజాన్ని చైతన్యం తీసుకురాగలదు. ఒక జర్నలిస్టు అనుకుంటే అవినీతిని బట్టబయలు చేయగలడు. ఒక సంపాదకీయం సమాజాన్ని ఆలోచన చేయించగలదు. కలాన్ని ఆయుధంగా సత్యాన్ని సిద్ధాంతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు కొనసాగడమే నిజమైన జర్నలిజం. నేడు ప్రపంచం సాంకేతికాన్ని అరచేతిలోకి తీసుకొచ్చింది. సమాచారం క్షణాల్లో ప్రపంచానికి వ్యాపిస్తోంది. ఇలాంటి కాలంలో వార్తలు రాయడం కంటే నిజానిజాలను గుర్తించడం ధ్రువీకరించడం ప్రజలకు పాత్రికేయం పైన నమ్మకం కలిగించడం సవాలుగా మారింది.

### నాలుగో స్తంభం విలువ కాపాడాలి

అందుకే జర్నలిస్టును ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పరిగణిస్తారు. నేటి సమాజంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో...సమాచారం క్షణాల్లో ప్రపంచమంతా వ్యాపిస్తోంది.ఈ పరిస్థితుల్లో నిజమైన వార్తను ప్రజలకు వేగంగా, నిష్పాక్షికంగా అందించడం జర్నలిస్టుకు పెద్ద సవాలుగా మారిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.పెద్దలు చెప్పినట్లు 100 మంది దోషులకు శిక్ష పడ్డ పరవాలేదు.ఒక్క నిర్దోషికి అన్యాయం జరగ కూడదు అన్న మాటను గుర్తుపెట్టుకోవాలి. ఎప్పుడైనా ఎవరికైనా అన్యాయం జరుగుతుంది ,జరగబోతుంది ఇక నాకు న్యాయం చేసేది ఎవరు ? అని అనుకున్న తరుణంలో వారికి తప్పనిసరిగా జర్నలిస్టు అనేవాడు గుర్తుకు రావాలి. ప్రజలకు ధైర్యం ఇవ్వగలిగే స్థాయిలో జర్నలిస్టులు ఉండాలి

### తప్పుడు సమాచారం అరికట్టగలగాలి

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, పుకార్లు, తప్పుడు సమాచారాన్ని అరికట్టడంలో బాధ్యతాయుతమైన జర్నలిజం కీలక పాత్ర పోషిస్తోంది. పోషించాలి కూడా ప్రజలకు జర్నలిజంపై విశ్వాసం కలిగించాలి.ఏది నిజం!ఏది అబద్ధం!!అన్న సంగతి స్పష్టంగా తెలిసేలా బాధ్యతగల జర్నలిజం వ్యవహరించాలి.

### వాస్తవాలను విస్మరించకూడదు

డిజిటల్ మీడియా విస్తరించడంతో జర్నలిజం మరింత ప్రభావవంతమైంది. అయితే వేగం కోసం వాస్తవాలను విస్మరించకుండా, ప్రతి వార్తను ధృవీకరించి ప్రజలకు అందించడం అత్యంత అవసరం. ప్రజల విశ్వాసమే జర్నలిస్టుకు అతిపెద్ద సంపద

### హక్కుల సాధన...కుటుంబ సంక్షేమం

జర్నలిస్టులుగా మన బాధ్యత సమాజాన్ని సరిచేసే వారిమి మాత్రమే అనుకోవద్దు అంతకంటే ప్రాముఖ్యంగా మన కుటుంబ సంక్షేమం ఎంతో ప్రాముఖ్యం అదేవిధంగా మన ఆరోగ్య విషయాలను విస్మరించకూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు జర్నలిస్టుల హక్కుల సాధన ఉద్యమాలలో తప్పనిసరిగా పాల్గొని మనకంటూ ఒక ప్రత్యేక ముద్రను జర్నలిజంలో వేసుకునే వారిగా ఉండాలి. జర్నలిజంలోకి కొత్తగా వచ్చిన వారికి ఆదర్శ ప్రాయమైన మార్గదర్శకాలు వేసేవారిగా ఉండాలి. అంతే గాని సొంత లాభం స్వార్థం నేనే బతకాలి నేనే ఉండాలి నేనే జర్నలిస్టును అన్న నియంత పోకడలను చేసేవారు జర్నలిస్టు అని చెప్పుకోకూడదు.వసూలు రాజా అని చెప్పుకోవాలి... జర్నలిజంపై మరో కథనంతో మరిన్ని విషయాలతో త్వరలో కలుద్దాం

# కేబుల్ ఛానళ్ళకు అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలి

**-సమస్యను తక్షణమే పరిష్కరించాలి -టీడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్):** రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అక్రెడిటేషన్ల ప్రక్రియ ప్రారంభమై నాలుగైదు నెలలవుతున్నా, ఇంతవరకు అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులు అందలేదని, ముఖ్యంగా కేబుల్ ఛానళ్ళకు సంబందించిన జర్నలిస్టులకు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని మామిడి సోమయ్య అన్నారు. ఇప్పటివరకు అనేక కొర్రీలు పెట్టి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్యను పరిష్కరించలేదని,



జిల్లాల్లో డీపీఆర్వోలు కేబుల్ ఛానల్ జర్నలిస్టులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అన్ని అర్హతలున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులివ్వాలని, జిల్లా కేంద్రంలో స్టూడియో ఉండాలన్న నిబంధనను సడలిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంఐబీ రిజిస్ట్రేషన్ తో ఐపీ బాక్స్ ల ద్వారా నడుస్తున్న అన్ని ఛానళ్ళకు కూడా అక్రెడిటేషన్ కార్డులివ్వాలని మామిడి సోమయ్య కోరారు. కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ల సమస్య అతి త్వరలోనే పరిష్కారమవుతుందని స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులందరికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో–కన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, కేబుల్ ఛానళ్ళ ప్రతినిధులు మహ్మద్ షఫీవుద్దీన్, జీవన్ కుమార్ గౌడ్, ఫారూఖ్ పటేల్, జూలూరు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6న సామాజిక తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేయండి: తెలంగాణ మాధవక్క



**మునుగోడు ఆగస్టు 3 (వన్‌నేషన్):** తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆగస్టు 6న సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 10 గంటలకు జరిగే సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను నిర్వహించడం జరుగుతుంది. సామాజికంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, అగ్రవర్ణాల పేదలు రాజకీయంగా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలని, ముందు వరుసలో ఉండాలని రాజకీయంగా అవకాశాలు అందుకున్నప్పుడే నిజమైన సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని తెలంగాణ రక్షణ సేన పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ తెలంగాణ మాధవక్క అన్నారు. జరగబోయే సభను ఉద్దేశించి మునుగోడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున భారీ సంఖ్యలో యువత మేధావులు మహిళలు పాల్గొని సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ మేడి నరేష్ మరియు మునుగోడు నియోజకవర్గం నాయకురాలు బొజ్జలక్ష్మి, పందుల జయసుధ, వినాసమ్మ, సరూప, అన్నపూర్ణ, కమలమ్మ, తదితరులు పాల్గొని సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.

# శ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా శిష్య రత్న పురస్కారాల ప్రదానోత్సవం




**హైదరాబాద్ ఆగస్టు 03 (వన్ నేషన్ ప్రతినిధి) :** భాస్కర్ ఆడిటోరియం బి ఎం బిర్లా మందిర్ లోశ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా “శిష్య రత్న పురస్కారాలు--2026” కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సాంప్రదాయ నృత్యకళ అయిన కూచిపూడిని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన శిష్యులను సత్కరించడం లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని అత్యంత వైభవంగానిర్వహించారు.కార్యక్రమానికి ప్రముఖ నృత్యకారులు, కళాకారులు, కళాభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యరంగంలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను శిష్య రత్న పురస్కారం--2026తో సన్మానించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమాన్ని శ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్, దొండ్ల పూజిత కోఆర్డినేటర్,అకాడమీ గురువు సుమెద జోషి సమన్వయం చేయగా ఆమె ఆధ్వర్యంలోకార్యక్రమంవిజయవంతంగా సాగింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలను భావితరాలకు చేరవేయాలంటే ఇలాంటి కళా కార్యక్రమాలునిరంతరంనిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ వేడుకలో పలువురుప్రముఖకళాకారులు,తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాభిమానులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు






**ఎమ్మిగనూర్ ఆగస్ట్ 3 MD యూసుఫ్ (వన్ నేషన్) :** కర్నూలు జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి. రైతులు వ్యవసాయం కోసం బ్యాంకుల్లో తీసుకున్న అప్పులను 2 లక్షల వరకు మాఫీ చేయాలని కోరుతూ CPI-AIKS ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా, అనంతరం MRO కు వినతి పత్రం అందజేశారు: CPI, AIKS* నాయకులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ 16 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ఎమ్మిగనూరు, ఆగస్టు 3 (వన్ నేషన్):** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆంధ్రప్రదేశ్ 16వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 28, 29, 30 తేదీల్లో నెల్లూరులో జరగనున్న సందర్భంగా మహాసభల ప్రచార కరపత్రాలను ఎమ్మిగనూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు ఆవిష్కరించారు. సోమవారం డివైఎఫ్ఐ ఎమ్మిగనూరు కన్వీనర్ విజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప,డివైఎఫ్ఐ నాయకులు అజిత్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వ శాఖల్లో ఉన్న లక్షలాది ఖాళీలను భర్తీ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ విధానాల కారణంగా శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోతున్నాయని, చదువుకున్న యువత ఉపాధి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు.

# భారతదేశంలో విద్యా రంగంతో అనుసంధానం మరింత బలోపేతం దిశగా పెగా

**- కొత్త, విస్తరించిన విశ్వవిద్యాలయ భాగస్వామ్యాలతో ముందడుగు - పరిశ్రమకు, భవిష్యత్తుకు తగిన ప్రతిభను అందించాలన్న పెగా లక్ష్యానికి వేము టెక్నికల్ యూనివర్సిటీ, యూఈఎం కోల్‌కతా, వోక్సెన్ యూనివర్సిటీలతో పాటు మరికొన్ని కళాశాలలు ఊతం**



**హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్):** కృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్‌ను అందించే పెగాసిస్టమ్స్ ఇన్‌కార్పొరేషన్ 'పెగాఇన్నోవేట్' వేదికగా 'యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్' కింద కొత్త విశ్వవిద్యాలయ భాగస్వామ్యాలను, ఉన్న బంధాల విస్తరణను ప్రకటించింది. ఏజెంటిక్ ఏఐ, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల పని తీరును పూర్తిగా మారుస్తున్న తరుణంలో పెగా ఈ నైపుణ్యాలను ఇంజనీరింగ్ విద్యలోనే భాగం చేస్తోంది. ఇప్పటికే 23 విశ్వవిద్యాలయాలు ఈ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. ఈ ఏడాది మరో 30 నుంచి 40 విశ్వవిద్యాలయాలను ఇందులో కలపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా వేము టెక్నికల్ యూనివర్సిటీ నూతన భాగస్వామిగా చేరింది. యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ & మేనేజ్‌మెంట్ కోల్‌కతా, వోక్సెన్ యూనివర్సిటీలు పెగా విద్యా భాగస్వామ్య విస్తరణకు నిదర్శనంగా నిలిచాయి.

### పెగా, విశ్వవిద్యాలయాలు చేపట్టే కార్యక్రమాలు

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆధునిక పాఠ్యాంశాలను స్వతంత్రంగా బోధించగలిగేలా ప్రొఫెసర్లకు పెగా టెక్నాలజీపై శిక్షణ ఇచ్చి, సర్టిఫికేషన్ అందిస్తాయి. విద్యార్థుల్లో వృత్తిపరమైన, సలహాదారు నైపుణ్యాలను పెంపొందించడానికి పెగా ఇంప్లిమెంటేషన్ భాగస్వామ్యంతో పని చేస్తాయి. ప్రతి విశ్వవిద్యాలయ భాగస్వామ్యం ఒక్కో బ్యాచ్‌కి 1.5 సంవత్సరాల కాలపరిమితితో సాగుతుంది. ఒక్కో బ్యాచ్‌లో సగటున 40 నుంచి 50 మంది విద్యార్థులు ఉంటారు. విశ్వవిద్యాలయాలు తమ ఆసక్తికి అనుగుణంగా ప్రతీ ఏటా కొత్త బ్యాచ్‌లను ప్రారంభించే వెసులుబాటు ఉంటుంది. ముఖ్యంగా, పలు విశ్వవిద్యాలయాలు పెగా 'యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్' తమ క్రెడిట్ కోర్సుగా (పరిశీలించి మార్కులు/క్రెడిట్లు ఇచ్చే కోర్సుగా) ఆమోదించాయి. దీని వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే పరిశ్రమ నైపుణ్యాలతో పాటు అధికారిక గుర్తింపును కూడా పొందుతారు.

ఈ సందర్భంగా పెగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ మనం అధ్యాపకులకు శిక్షణ ఇచ్చినప్పుడు అది ఒక్క గ్రాడ్యుయేషన్ బ్యాచ్‌కే కాకుండా, ఆ తర్వాత వచ్చే వేలాది మంది విద్యార్థులు ఏళ్ల తరబడి నేర్చుకునే విధానాన్ని మారుస్తుందన్నారు. యూఈఎం, వోక్సెన్ విశ్వవిద్యాలయాలతో వచ్చిన అసలైన మార్పు ఇదేనన్నారు. వేము టెక్నికల్ యూనివర్సిటీ డీన్ మాట్లాడుతూ పరిశ్రమ, విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే క్రమంలో 'పెగా'తో జతకట్టడం వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ఎంతో గర్వంగా ఉందన్నారు. వోక్సెన్ యూనివర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు, పరిశ్రమ భాగస్వామ్యాలు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే ప్రతిభను ప్రోత్సహించడానికి పెగాతో భాగస్వామ్యం కావడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సహకారం ద్వారా డిజిటల్ నైపుణ్యాల లోపాలను భర్తీ చేయడంలో పెగా తన కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో యూఈఎం విద్యార్థులు రాణించేలా దోహదపడుతుంది.

### పెగాసిస్టమ్స్ గురించి

ఏ సంస్థ కూడా ఏమాత్రం పొరపాటు చేయడానికి వీల్లేని కీలకమైన ప్రక్రియలను, నిర్ణయాలను పునర్నిర్మించడానికి, నిర్వహించడానికి, ఆధునీకరించడానికి అవసరమైన ప్లాట్‌ఫారమ్‌ను పెగా అందిస్తుంది. అత్యంత కీలకమైన కార్యకలాపాలు సురక్షితంగా, విస్తరణకు అనువుగా, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా చూడటానికి ఏఐని ఆర్కిటెక్చర్‌తో అనుసంధానిస్తారు. 1983 నుంచి ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలు తమ డిజిటల్ పరివర్తన ఆకాంక్షలను సుస్థిరమైన ఫలితాలుగా మార్చుకోవడానికి పెగాను విశ్వసిస్తున్నాయి. మార్పు కోసం నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారా? అయితే, www.pega.com ని సందర్శించండి. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259.

# నిరుపేదలకు అల్పాహారం, దుప్పట్ల పంపిణీ

**- మానవసేవే మాధవసేవ అంటూ సేవా కార్యక్రమాలు ముందుంటున్న (ఎస్ జె డబ్ల్యూహెచ్ ఆర్ సి ) జాతీయ వైస్ చైర్మన్ డాక్టర్ రాజు - ఆనందం వ్యక్తం చేసిన నిరుపేదలు**




**హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్):** సమాజంలో ఉన్న పేదవారిని ఆదుకోవడంలో మానవతా విలువలలో కాపాడడంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి) ఎప్పుడూ ముందుంటుందని సంస్థ జాతీయ వైస్ చైర్మన్ రాజు తెలియజేశారు మానవసేవే మాధవసేవ అనే సంకల్పం తో ముందుకు వెళుతున్న మనీ ఆ కార్యక్రమంలో భాగంగా పేదలకు అల్పాహార పంపిణీ చలి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని సమాజంలో ఆకలితో ఉన్న వారిని నిరుపేద వారిని గుర్తించి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ పర్యవేక్షణలో ముందు ముందు ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టి సమాజ సేవ చేస్తామని తెలిపారుఅతి తొందరలో మెడికల్ క్యాంపస్ నిర్వహిస్తామని తెలిపారు కౌన్సిల్ జాయింట్ సెక్రెటరీ రమాదేవి ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొని పేదలకు సేవలు అందించారు



















**హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్):** అంగరంగ వైభవంగా ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర ముగిసింది. సోమవారం బోనాల్లో మరో ప్రధాన ఘట్టమైన రంగంలో మాతంగి స్వర్ణలత అమ్మవారి భవిష్యవాణి వినిపించారు. అలాగే అమ్మవారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తుల దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులో దేవాలయ పరిసర ప్రాంతాలు క్రిక్కిరిసి పోయాయి. అలాగే అమ్మవారి భవిష్యవాణి కోసం వేలాది మంది భక్తులు వేచిచూశారు. వర్షాభావ పరిస్థితులు ఉండగా అమ్మవారి నోట నుంచి ఏమి వస్తుందా అంటూ భక్తులు ఆసక్తిని కనబరిచారు. అనంతరం భారీ శరీరం, ఒంటి నిండా పసుపు రాసుకుని కళ్లకు కాటుక పెట్టుకుని, జులుపాల జుట్టు, చేతిలో చెర్నాకోల పట్టుకుని దేవాలయం చుట్టూ తిరుగుతూ పోతరాజులు చేసిన విన్యాలు అబ్బురపరిచాయి.

### కోలాహలంగా అంబారీపై అమ్మవారి సాగనంపు

రంగం కార్యక్రమం తర్వాత అంబారీ పై అమ్మవారి సాగనంపు కోలాహలంగా సాగింది. అమ్మవారి ఘటం అంబారీపై అమ్మవారిని ఉంచి ముందుగా ఘటం వెళుతుండగా బాజా బజంత్రీలు, మేళతాళాలతో, కోలాటాలు, నృత్యాలతో అంబారీ ఊరేగింపు సాగింది. అంబారీ ముందు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్యాదవ్తో పాటు దేవాలయ ధర్మకర్తలు, భక్తులు నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగనంపారు

- ఛాయాచిత్రాలు: ఎస్. శ్రీధర్

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# ప్రధానరహదారి విషయంలో నిద్రావస్థలో ఉన్న అర్ అండ్ బి అధికారులు

నందవరం ఆగస్టు 3 ఎం. బాలకృష్ణ (వన్ నేషన్): నందవరం రహదారుల దుస్థితిపై గురురాజ్ దేశాయ్ అధికారులమీద ఆగ్రహం వ్యక్తం చెసారు. తక్షణ మరమ్మతులకు గాను తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు. భారతీయ జనతా పార్టి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో భాగంగా జిల్లా కో-కన్వీనర్ గురురాజ్ దేశాయ్ నందవరం మండలంలో పర్యటించారు. గత సంవత్సరంలో కూటమి ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు గారు రాష్ట్రంలో రహదారుల తక్షణ మరమ్మతులకు గాను గుంతల పూడికలు కొరకు దాదాపుగా 800 కోట్ల రూపాయల నిదులు విడుదల చెయ్యడం జరిగింది.

ఇందులో బాగంగా నందవరం మండలానికి కేటాయించిన నిదులు ఏవి? ఆ నిదులు ఏమయినాయి? అదికారులు ప్రక్కదారి పట్టించారా? ఇంతలా రోడ్లు సంవత్సరాలుగా దెబ్బతిన్నా కూడా అర్ అండ్ బి అధికారులు పట్టించుకోరా? ప్రజల బద్రత మీకు అవసరంలేదా? కొత్త రోడ్లు వేయకపోయినా కూడా కనీసం వచ్చిన నిదులతో రోడ్లమీద కనబడుచున్న





గుంతలు పూడ్చాలని అధికారులను డిమాండ్ చేశారు.

మన ప్రియతమ గౌరవ ప్రధానమంత్రివర్యులు శ్రీ నరెంద్ర మోడి గారు మన రాష్ట్రానికి ఎన్నో నిధులను అభివృద్ధి పనుల కోసం కేటాయించారని అందులో బాగంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా ఎన్నో నిదులను అభివృద్ధి పనులకోసం కేటాయిస్తోంది కానీ అధికారుల నిర్లక్షం వలన కూటమి ప్రభుత్వం అబాసుల పాలు అవడానికి ప్రజలలో విశ్వాసం కోల్పోవడానికి కారణమౌతున్నారని అవేదన వ్యక్తం చెసారు. అర్ అండ్ బి అధికారులు నందవరం మండలానికి కేటాయించిన రొడ్ల గుంతలు పూడికలకు సంబందించిన నిదులను కర్చుపెట్టి తక్షణమే నందవరం మండలానికి సంబందించిన ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేసి ప్రజలు తరచూ ప్రమాదానికి గురికాకుండా చూడాలని అధికారులను డిమాండ్ చెసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రాజ కాలవ చైర్మన్ రామన్న గౌడు. బిజెపి సినియర్ నాయకులు కె శివ, డానియల్, ఆదిఆంద్ర పాఠశాల చైర్మన్ పి శివ, బిజెపి మైనారిటి నాయకులు కాసిం, పొంపయ్య, బిజెపి సోషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్న యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ సంస్థ

**- ప్రతిభ మీది ప్రశంసలు మావి అంటున్న యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ చైర్మన్ రవి వర్మ (చిన్ను)**




హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్): హైదరాబాదు లోని ఆర్టీసీ క్రాస్ రోడ్ కళాభారతిలో జరిగిన యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ అవార్డ్స్ లో భాగంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన కార్యక్రమంలో సంగీత విభావరి కార్యక్రమం తో పాటుగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్ తో పాటుగా ప్రశంస పత్రం సంస్థ తరఫునుండి అందజేయడం జరిగింది. UBGR సంస్థ అధ్యక్షులు ఫౌండర్ రవి వర్మ మాట్లాడుతూ ప్రతిభావంతులు గుర్తించి వారికి సరైన గౌరవం ఇవ్వడంలో మా సమస్త ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలియజేశారు. అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రీరాం శ్రీ హిత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026 సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 466/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్ట స్థానం సాధించారు శ్రీహిత విజయానికి ప్రోత్సహించిన ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయలక్ష్మి కి సమస్త తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అదేవిధంగా మరొక విద్యార్థిని మేడ్చల్ జిల్లా కోడూరు కృష్ణాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన విద్యార్థిని తోకల లాస్యను యూనివర్సిటీ బుక్ ఆఫ్ గోల్డ్ రికార్డ్ సంస్థ మెడలు ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు ప్రముఖ నృత్య గురువు డాక్టర్ గాల్వ యుగమని పర్యవేక్షణలో నాట్య మయూరి కలక్షేత్రంలో కూచిపూడి నృత్యంలో శిక్షణ పొంది ఆమె నృత్య ప్రతిభను గుర్తించి మెడలతో పాటుగా ప్రశంస పత్రం ఆమె తల్లిదండ్రులు శ్రీనివాస్ ప్రశాంతి సంస్థ సభ్యులు ప్రేక్షకుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ సత్కారం పట్ల కుటుంబ సభ్యులు తోటి విద్యార్థులు తోపాటుగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు లావణ్య మౌనిక దొరస్వామి గంగాధర్ మీడియా పార్ట్నర్ స్వర శ్రీ డాక్టర్ కొండలరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేశారు

# ప్రజల మధ్యకు పోలీసు బాసులు

(1వ పేజీ తరువాయి)

మేధ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్లు, వీడియో అనలిటిక్స్, డిజిటల్ ఫోరెన్సిక్ వంటి అధునాతన సాంకేతిక సాధనాలను దర్యాప్తులో విస్తృతంగా వినియోగిస్తున్నారు. తాజాగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలో నేరస్తులను గుర్తించేందుకు ఏఐ ఫేస్ రీడింగ్‌ను వాడారు. జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తున్నారు. సైబర్ నేరాల పరిష్కారంలో దేశంలోనే అత్యుత్తమంగా నిలుస్తున్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ఈగిల్ ఫోర్స్, స్థానిక పోలీసులను సమన్వయం చేసి మంచి ఫలితాలు సాధిస్తున్నారు.


విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ, బీట్ వ్యవస్థ బలోపేతం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ఫిర్యాదు వచ్చినపుడు వేగంగా స్పందించే వ్యవస్థను సిద్ధం చేయడం లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ సీవీ ఆనంద్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పోలీసు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, పోలీసుస్టేషన్ల పనితీరుపై ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరమని ఆదేశించామని ఆయన వెల్లడించారు. పోలీసు శాఖను చట్టం అమలు చేసే వ్యవస్థగానే కాకుండా, ప్రజలకు చేరువైన వ్యవస్థగా కూడా తీర్చిదిద్దే లక్ష్యంతో బ్లూప్రింట్ సిద్ధం చేసుకుని, అమలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్‌సిటీ, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయికి వెళుతున్నారని ఆనంద్ తెలిపారు.

# నిజాంపేట్ వాటర్ బోర్డులో జరుగుతున్న అవకతవకలను సరిచేయాలి

**-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఆగస్టు 3 (వన్ నేషన్): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ వాటర్ బోర్డులో జరుగుతున్న అవకతవకల పై సిపిఐ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ పరమీలకు, డూప్యూటీ జనరల్ మేనేజర్ రజినీకాంత్ రెడ్డికీ పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వికార్ సెక్షన్లో ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ గృహకల్ప, డబుల్ బెదురూమ్స్, ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ నగర్, సాయి నగర్, రాజీవ్ గాంధీ నగర్లో మంచి నీళ్ల సరఫరా సరిగా జరగటం లేదు అని గుర్తు చేశారు. పై కాలనిలో పాత మోటార్లు సరిగా పని చేయటం లేదు. అలాగే ఇందిరమ్మ కాలనిలో సబ్ వాల్స్ పాత అవ్వటం వల్ల సరిగా పని చేయటంలేదు. వాటిని వెంటనే రిపేర్ చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే రాజీవ్ గృహకల్ప నుండి విజయ్ టింబర్ విల్స్ వరకు 200మీ.మీ వాటర్ పైప్ లైన్ కీ కలెక్షన్ ఇవ్వడం వల్ల మెన్ లైన్ కలెక్షన్ వారికీ నాలుగు నుండి ఐదు గంటలు మంచి నీళ్ల సప్లై వస్తుంది. మిగతా వారికీ గంట, అర్ధ గంట మాత్రమే నీళ్లు సప్లై వస్తుంది. అని అన్నారు. అలాగే సర్వే నెంబర్- 90లో కట్టిన నిర్మాణాలకు కూడా అక్రమంగా వన్ ఇంచ్ కలెక్షన్ ఇచ్చారని వాటిని వెంటనే తొలగించాలని వారు. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, సమరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


COMMUNIST PARTY OF INDIA (CPI)
BACHUPALLY MANDAL COUNCIL
Mandal Secretary
PALABINDELA SRINIVAS B.A

శ్రీయుత గౌరవనీయులైన నిజాంపేట్ సర్కిల్ వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ గారికి,

విషయం: నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వాటర్ సప్లై అవకతవకల గురించి.

అయ్యా !

Copy to
1) డీజీఎం నిజాంపేట్ వాటర్ బోర్డు గారికి.
2) నిజాంపేట్ మేనేజర్ వాటర్ బోర్డు గారికి.

పాలబిందెల శ్రీనివాస్,
సిపిఐ మండల కార్యదర్శి.

# అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలి


**-రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు -జర్నలిస్టుల హక్కులకు మరోసారి న్యాయస్థానం అండ -ఇది మా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుల విజయం -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



హైదరాబాద్, ఆగస్టు 3 (వన్‌నేషన్): రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విషయంలో జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని హైకోర్టు స్పష్టం చేసింది. అన్ని అర్హులున్న టీడబ్ల్యూజేఎఫ్ కు అక్రెడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసే సమయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం ఇవ్వకుండా వ్యవహరించడాన్ని సవాల్ చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు దాఖలైన రిట్ పిటిషన్‌పై గత ఆరు నెలలుగా పలుమార్లు విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ కార్యాలయ న్యాయ వాదులు, పిటిషనర్ తరఫున న్యాయవాదులు తమ వాదనలు కోర్టు ముందు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విధానం, జర్నలిస్టు సంఘాల ప్రాతినిధ్యానికి సంబంధించిన నిబంధనలను పరిశీలించిన అనంతరం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహినుద్దీన్‌ల ధర్మాసనం సోమవారం తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు తీర్పును తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. ఈ తీర్పును వెంటనే అమలు చేసి, అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంఘం నాయకులు కోరారు. ఈ తీర్పు భవిష్యత్తులో మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటులో అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాధాన్యం కల్పించేలా మార్గదర్శకంగా నిలుస్తుందని జర్నలిస్టు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. న్యాయం, ధర్మం తమవైపు ఉందని, హైకోర్టు ఇచ్చిన తీర్పు తమ సంఘం సభ్యుల విజయం అని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు.

# 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు**



యాదాద్రి జిల్లా : రామన్నపేట ఆగస్టు 3, (వన్ నేషన్): క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 10న నిర్వహించనున్న "జైల్ భరో" కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కక్కిరేణి గ్రామంలో కార్మికులతో కలిసి జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరంలో కీలక మలుపు తిప్పిన క్విట్ ఇండియా ఉద్యమం ప్రజలకు పోరాట స్ఫూర్తిని, ఐక్యతను అందించిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు ప్రజల హక్కుల పరిరక్షణ, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న "జైల్ భరో" కార్యక్రమాన్ని చేపడు తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా, వర్గ సంఘాల నాయకులు కన్నెబోయిన యాదయ్య, వేముల సైదులు, గ్రామ కార్మికులు బడే సత్తయ్య, కోట వెంకన్న, కిన్నెర రమేష్, కట్ట భిక్షం, నర్సింహ, యశోదలు పాల్గొన్నారు.

# నిందితుడికి బాసటగా నిలవడం వైసీపీ రాక్షసత్వానికి పరాకాష్ట

**ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి**



**ఎమ్మిగనూరు : ఆగస్టు 3 (వన్‌నేషన్):** ఆలూరు నియోజకవర్గం నెమకల్లు గ్రామానికి చెందిన ఒక దళిత మహిళపై వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి కులం పేరుతో దూషించి, దాడి చేసి, ఆమె భర్తను చంపేస్తానని బెదిరించిన ఘటనపై బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేకి మద్దతుగా వైసీపీ ధర్నాలు చేయడం వారి రాక్షసత్వానికి పరాకాష్ట అని ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక దళిత మహిళ స్వయంగా ప్రజల ముందుకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని చెబుతూ న్యాయం కోరుతున్నప్పుడు నిష్పాక్షిక విచారణకు డిమాండ్ చేయడమే ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ఇచ్చే గౌరవమని, దళితుల హక్కుల గురించి మాట్లాడే వైసీపీ నాయకత్వం ఈ కేసులో విచారణ కోరకుండా నిందితుడికి మద్దతుగా రోడ్డెక్కడంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కాకినాడ దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కేసులో ఎమ్మెల్సీ అనంతబాబును కాపాడేలా చార్జ్ షీట్ దాఖలులో జాప్యం చేయడం, మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ని వేధించి ప్రాణాలు తీయడం, 2019–2023 మధ్య ఎన్సీఆర్బీ (NCRB) గణాంకాల ప్రకారం వేలాది దళిత వ్యతిరేక నేరాలు నమోదైనా నిందితులకు కొమ్ముకాయడం వైసీపీ రాజకీయ సంస్కృతిగా మారిందని ఆరోపించారు. వైసీపీ గూండాయిజం, దౌర్జన్యాలు , మహిళలపై వేధింపులతో విసిగిపోయిన ప్రజలు ఆ పార్టీని తిరస్కరిస్తున్నారని, అకృత్యాలకు పాల్పడే వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్న వైసీపీకి ప్రజాకోర్టులో, చట్టపరంగా తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మునిశేఖర్ రెడ్డి , ఎమ్మిగనూరు పట్టణ బూత్ పరిశీలకులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్ , రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, పట్టణ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులకు, పేద ప్రజలకు అండగా బీజేపీ

**-- హన్మగల్ భూముల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమం**



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 03 (వన్ నేషన్):** రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల పరిధిలోని హన్మగల్--హయత్‌నగర్ ముదిరాజ్ కాలనీలో గల సర్వే నెం. 255/1లోని భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేడు సంబంధిత స్థలంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవీవన్ రెడ్డి మాట్లాడుతూ, మొత్తం 74 ఎకరాల 37 గుంటల భూమిలో గతంలో ప్రజా అవసరాల కోసం కొంత భూమిని ప్రభుత్వం వినియోగించగా, ప్రస్తుతం మిగిలి ఉన్న సుమారు 18 ఎకరాల భూమిని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ భూములపై దశాబ్దాలుగా రైతులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, అదే సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ జీవితకాల పొదుపుతో చిన్న చిన్న ప్లాట్లు కొనుగోలు చేసి జీవనాధారంగా చేసుకున్నారని తెలిపారు.

గతంలో ప్రభుత్వమే అర్హులైన రైతులకు పట్టాలు ఇచ్చి, ఇప్పుడు అదే భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం ప్రజల హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. ఒకవైపు "ఇందిరమ్మ ఇల్లు" పేరుతో పేదలకు ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెబుతుంటే, మరోవైపు పేదలు కొనుగోలు చేసిన ఇంటి స్థలాలనే లాక్కోవాలని ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు పేదల భూములను స్వాధీనం చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే దిశగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

హన్మగల్ ప్రాంతంలోని రైతులు, ప్లాట్ల యజమానులు, స్థానిక ప్రజలకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేసిన నాయకులు, ప్రభుత్వం వెంటనే భూముల స్వాధీనం ప్రక్రియను విరమించి బాధితులకు పూర్తి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థులు, రైతులు, ప్లాట్ల యజమానులతో కలిసి మరింత ఉధృతంగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి పేదల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్లాట్ల యజమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# విరిసిన భారతీయం

(1వ పేజీ తరువాయి)

అహ్మదాబాద్ పేరును చూపారు. ఈ సమయంలో కామన్వెల్త్ గేమ్స్ పతాకాన్ని కిందికి దించి అధికారికంగా భారత్‌కు అందించారు. అనంతరం భారత క్లాసికల్, జానపద సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన నృత్య ప్రదర్శనకు మాజీ మిస్ వరల్డ్ మానుషి చిల్లర్ నాయకత్వం వహించింది. గాయకుడు శంకర్ మహదేవన్ ఆలపించిన వందేమాతర గీతం హృదయాలను తాకింది. అలాగే భారత దేశ పరిణామక్రమాన్ని చాటేలా తయారుచేసిన వీడియో ఆసక్తిని రేకెత్తించింది. చారిత్రక కట్టడాలు, సంస్కృతీ సంప్రదాయాలు, గుజరాత్ వారసత్వం నుంచి ఆధునిక క్రీడా విజయాల వరకు ఇందులో చూపారు. సింగర్ మహదేవన్ తన కుమారుడు, సోదరుడితో కలిసి భాగ్ మిల్కా భాగ్ గీతాన్ని ఆలపించి ప్రేక్షకుల హుషారును పెంచాడు. ఆ తర్వాత సింగర్ భూమి త్రివేది కూడా తనతో చేరి లెహ్రా దో, సబ్‌సే ఆగే హోంగే హిందుస్తానీ లాంటి గీతాలతో ఉర్రూతలూగించారు. ఇక ప్రిన్స్ ఎడ్వర్డ్ ముగింపు ప్రసంగంలో తమ విజయాలతో లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చినందుకు అథ్లెట్లకు కృతజ్ఞతలు తెలిపి గేమ్స్ ముగిసినట్టుగా ప్రకటించారు.

ముగింపు వేడుకల సందర్భంగా తదుపరి క్రీడల కోసం కామన్వెల్త్ గేమ్స్ బ్యాటన్‌ను భారత్‌కు అప్పగించారు. ఈ అధికారిక బదిలీలో భాగంగా మార్చ్‌పాస్ట్ ద్వారా తీసుకువచ్చిన గేమ్స్ పతాకాన్ని కామన్వెల్త్ స్పోర్ట్స్ ప్రెసిడెంట్ డాక్టర్ డొనాల్డ్ రుకారె.. మొదట జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు అందించాడు.

# బోనాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూడాలి: మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 3 (వన్ నేషన్):** ఈ ఆదివారం జరుగు కూకట్పల్లి చిత్తారమ్మ బోనాలు, మూసాపేట పోచమ్మ దేవాలయం వద్ద బోనాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం కూకట్పల్లి రామాలయంలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు... ప్రధానంగా ట్రాఫిక్, శానిటేషన్ ,విద్యుత్ శాంతిభద్రతలు మొదలగు విషయాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ..అలాగే అమ్మవార్లకు జరిగే కైంకర్యాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూజారులు కూడా సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని భక్తులకు ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.. శానిటేషన్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పరిశుభ్రత పాటించే విధంగా చూడాలని జిహెచ్ఎంసి అధికారులకు తెలిపారు.. ఎటువంటి ఇబ్బంది ఉన్న ఎడల తన దృష్టికి తీసుకురావాలని ప్రతిక్షణం పర్యవేక్షించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్లు సూర్యారావు, హిమగిరిరావు, ఆనందరావు, నాయనేని తులసీరావు, నాగరాజు, ప్రభాకర్ ,విష్ణు చైతన్య, సంతోష్ ,మహేష్ అన్ని విభాగాల అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో తెలంగాణ మహిళా జన సమితి కార్యాలయంలో ఆత్మీయ సమావేశం

**- నూతన మహిళా సభ్యులకు సభ్యత్వాల అందజేత - స్నేహమే మహిళల ఐక్యతకు బలమని చాటిన ఫ్రెండ్షిప్ డే వేడుకలు**



**నాగోల్, ఆగస్టు 3 (వన్ నేషన్):** నాగోల్‌లోని తెలంగాణ మహిళా జన సమితి కార్యాలయంలో స్నేహితుల దినోత్సవ సందర్భంగా మహిళలు ఆత్మీయంగా సమావేశమై స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. టీజేఎస్ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ పుష్పనీలా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ డేను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పుష్పనీలా గౌడ్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, పరస్పర స్నేహం, నమ్మకం, సహకారంతో మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగాలని అన్నారు. స్నేహితుల దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాకుండా మహిళల మధ్య ఐక్యతను, పరస్పర మద్దతును పెంపొందించే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీలో చేరిన సి. సుధారాణి, అరుణ, శ్వేత, రుక్మిణి, డి. లక్ష్మి, ఉషారాణి, ఉదయ శ్రీ గౌడ్లకు పార్టీ సభ్యత్వాలను అందజేసి స్వాగతం పలికారు. పార్టీ బలోపేతానికి మహిళలు చురుకుగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్నేహం, సేవాభావం, ఐక్యతను ప్రతిబింబించేలా వేడుకలను విజయవంతం చేశారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబం బోనాల పండుగ

**- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ - బోనాల చెక్కులు పంపిణీ చేసిన మధుయాష్కి, సిరిసిల్ల రాజయ్య, రాంరెడ్డి**



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 03 (వన్ నేషన్):** నగరంలో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని దేవాలయ కమిటీలకు నిధులు మంజూరు చేసిందని.. బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ఆయా దేవాలయ కమిటీలకు మంజూరైన బోనాల చెక్కులను సోమవారం కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధుయాష్కి గౌడ్ తో పాటు తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. బోనాల పండుగ అంటేనే తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలకు ప్రాధాన్యతనిస్తూ నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, ఈవో శోభన్ బాబు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీ మాజీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.